



# ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: వరంగల్ జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి సంగెం మండలంలోని టెక్స్ టైల్ పార్క్ కు మధ్యాహ్నం 1.50నిమిషాలకు చేరుకున్నారు. సీఎం కు స్వాగతం పలికినవారిలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర పర్యావరణ, అటవీ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర రోడ్ల భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ రామచంద్రు నాయక్, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, బండ ప్రకాష్, శాసనసభ్యులు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ, పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ శ్రీ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర గ్రంథాలయసంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్, జాతీయ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా, హనుమకొండ జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ లావణ్య, హనుమకొండ అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా హౌసింగ్ అధికారులు రాజేందర్, వెంటేశ్వర్లు, వివిధ శాఖల రాష్ట్ర ఉన్నతఅధికారులు, పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయబోం.. సుపరిపాలన అందించి తీరుతాం

**అభివృద్ధికి, ప్రజాప్రతినిధులు అధికారులు కలిసికట్టుగా పనిచేయాలి**

**అడిగినన్ని నిధులు ఇస్తాం.. పనులు చేయించండి**

**వరంగల్ ను హైదరాబాద్ సరసన నిలబెడుతాం..**

**సమర్థత ఆధారంగానే పోస్టింగులు..రాజకీయ ప్రేరేపిత బదిలీలు ఉండవు**



వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయబోమని, సుపరిపాలన అందించి తీరుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అధికారులు ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసము అహర్నిశలు కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో అభివృద్ధికి సహకరించాలని సూచించారు. శనివారం సాయంత్రం హన్మకొండ కలెక్టరేట్ సమావేశభాల్లో వరంగల్ మహానగర అభివృద్ధిపై సమీక్ష నిర్వహించిన అనంతరం మాట్లాడారు. వరంగల్ నగరాన్ని హైదరాబాద్ సరసన నిలబెడుతామని పేర్కొన్నారు. అడిగిన అన్ని నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని, ప్రజా ప్రతినిధులు అధికారులు కలిసి వరంగల్ ను అభివృద్ధి చేయాలని సూచించారు. వరంగల్ కు వారసత్వంగా గొప్ప పేరు ఉందని, ఆ పేరును నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. సమ్మక్క సారక్క, కాకతీయులు, తెలంగాణ ఉద్యమ చరిత్ర వరంగల్ కు ఉందని గుర్తు చేశారు. వరంగల్ ను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. హెల్త్ సిటీ ఏకో టూరిజం, వివిధ విభాగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రక్షిస్తున్నామని వెల్లడించారు. అధికారులు అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడి పని చేయాలని సూచించారు. సమర్థత ఆధారంగానే బదిలీలు నిర్వహిస్తామని వెల్లడించారు. రాజకీయ ప్రేరేపిత బదిలీలు ఉండబోవని స్పష్టం చేశారు. అధికారులు భయపడే వలసిన అవసరం లేదని, ఎవరి పని వారు చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో త్వరలో సమావేశం నిర్వహించుకొని వరంగల్ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలను రూపొందించాలని పేర్కొన్నారు. తాను సమీక్ష ప్రాథమికంగానే నిర్వహించానని, 45 రోజులకు వచ్చి పూర్తిస్థాయిలో నిర్వహిస్తానని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే పాలన అందిస్తామని ముఖ్యమంత్రి తెలియజేశారు.

# దివంగత జడ్పీ చైర్మన్ ప్రధమ వర్ధంతికి హాజరైన దాస్యం

## కుటుంబసభ్యులకు ఓదార్పు



వాయిస్ టుడే, ఉమ్మడి వరంగల్ జిల్లా: ములుగు జిల్లా మల్లంపల్లి మండలం లో ములుగు జిల్లా జడ్పి చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు దివంగత కుసుమ జగదీష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన సంతాప సభలో మాజీ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సటదర్భంగా కుసుమ జగదీష్ చిత్రపటానికి వినయ్ భాస్కర్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం నిరంతరం కష్టపడుతూ ఈస్థాయికి ఎదగాడన్నారు. ఉద్యమకారుడుగా తనతో పాటు అనేక కార్యక్రమాలలో పాల్గొన్నారని వినయ్ భాస్కర్ గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఆయన లేని లేటు బాధాకరమని.. ఆయన ఉంటే భవిష్యత్తు చాలా బాగుండేదని.. జగదీష్ కుటుంబానికి ఎల్లవేళలా సహాయసహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, నాయకులు కొండపాక రఘు, శ్రీనివాస్,రమణ, కుసుమ సూర్య కిరణ్, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు బైరోని వినయ్, కొంకటి ప్రశాంత్, కొమురం సిద్దు, తదితరులు పాల్గొన్నారు.



# సహాయం కోసం వచ్చిన క్యాన్సర్ బాలుడిని కన్నెత్తి చూడని సీఎం

**సీఎం కోసం ఆరుగంటలుగా వర్షంలో వేచిఉన్న క్యాన్సర్ భాధితబాలుడు**

**'సీఎం సార్ హెల్ప్ మీ' అని ప్లేకార్డ్ చూపుతూ కేకలు వేసిన ఫలితం శూన్యం**

**కనికరించని పోలీసుల అంటు జనం విమర్శలు**

వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: నగరానికి చెందిన సుమారు ఎనిమిది సంవత్సరాల బాలుడు మూడు సంవత్సరాలుగా బోన్ మ్యారో తో భాధపడుతున్నాడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాపర్యటనకు వస్తున్నారన్న సమాచారం తెలుసుకొని సహాయం కోసం బాలుడు అతని తండ్రి మధ్యాహ్నం 12.30 లకు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్నారు. కలెక్టరేట్ లోకి పోలీసులు అనుమతించకపోవడంతో మధ్యాహ్నం 3.30గంటల వరకు వారు గేట్ ముందే వేచిఉన్నారు. ముఖ్యమంత్రి కలెక్టరేట్ కు వ అనంతరం బాలుడిని అతని తండ్రిని లోపలికి అనుమతించారు. కానీ వీరు లోపలికి వెళ్లినకూడా పోలీసులు సమావేశం జరుగుతున్న మీటింగ్ హాల్ లోకి వెళ్లకుండా వీరిని అడ్డుకున్నారు. బాలుడు క్యాన్సర్ పేషంట్ అని, లోపలికి అనుమతించాలని ఎంత ప్రాధేయపడిన పోలీసులు కనికరించలేదు. చేసేదేమిలేక బాలుడు 'సీఎం సార్ ప్లీజ్ హెల్ప్ మీ' అని ప్లే కార్డు చూపిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చేవరకు అలానే జనంలో నిలుచున్నారు. సాయంత్రం సుమారు 6గంటల సమయంలో సీఎం మీటింగ్ హాల్ నుండి వెళ్లిపోతున్న సమయంలో బాలుడు ప్లేకార్డు చూపిస్తూ 'సీఎం సార్.. సీఎం సార్ హెల్ప్ మీ హెల్ప్ మీ.. అని గట్టిగా కేకలు వేసిన ఫలితం లేకుండా పోయింది. సీఎం రేవంత్ రెడ్డి బస్సు ఎక్కి వెళ్లిపోయారు. వర్షంలో తడుస్తూ నిలుచున్న బాలుడిని చూసి అందరు భాధపడ్డారు. పోలీసులు కొద్దిగా మానవతా ధృక్పదంతో కనికరించి బాలుడిని ముఖ్యమంత్రికి వద్దకు తీసుకెళ్తే ముఖ్యమంత్రి సహాయం చేసేవారు కదా అని అక్కడున్న వారు అనుకున్నారు.

# నవాబుపేట్‌లో సమయం పాలన పాటించని పశు వైద్య కేంద్రం అధికారులు



జూన్ 29 వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా: నవాబు పేట్ మండలం కేంద్రంలో ఉన్న పశు వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తూ సమయం పాలన పాటించని అధికారులు గంటల తరబడి ఎదురుచూస్తున్న రైతులు 11 దాటిన పశు వైద్య సిబ్బంది రాలే. అటెండర్ తప్ప ఆరోగ్య సిబ్బంది ఎవరూ లేని పరిస్థితి కనబడుతుంది, పాడి రైతులు నట్టల మందులు అడగగా అవి లేవు గోలీలు తప్ప ఇలాంటి మందులు లేవు అని అటెండర్ చెప్పడం జరిగింది మండలంలో వివిధ గ్రామాల నుండి పాడి రైతులు పశువుల వైద్య సమస్యలపై వచ్చి రైతులు వైద్య సిబ్బంది కోసం ఎదురుచూపులు చూస్తున్నారు, జంతు వైద్య కేంద్రంలో అటెండర్ ఒక్కరే ఉన్నారు అధికారులు ఎవరూ లేకపోవడంతో కాలి కుర్చీలు ఉన్నాయి తప్ప ఆరోగ్య సిబ్బంది ఎవరూ లేకపోవడం వలన రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై పశు వైద్య కేంద్రంకు సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక గ్రామస్తులు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా పశువులకు ఏ చిన్న సమస్య వచ్చినా ప్రైవేటు మందుల షాప్ యజమానులతో లిటికేషన్ పెట్టుకొని మందులు బయట నుంచి తెప్పించి పశువులకు వేస్తున్నారు, తప్ప ప్రభుత్వం నుండి వచ్చిన ఎలాంటి మందులు రైతు కు ఇవ్వడం లేదని ఆ గ్రామ రైతులు చెబుతున్నారు ఈ విషయంపై పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పశు వైద్య కేంద్రం ధికారుల పై చర్యలు తీసుకోవాలని స్థానిక గ్రామ రైతులు చెబుతున్నారు

# దాతృత్వంతో తల్లిదండ్రుల పేర్లు చిరస్మరణీయం

కోదాడ , జూన్ 29(వాయిస్ టుడే ప్రతినిధి): దాతృత్వం తో తల్లిదండ్రుల పేర్లు సమాజంలో చిరస్థాయిగా నిలిచి పోతాయని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు,టిపిసీసీ డెలిగేట్ సిహెచ్ లక్ష్మీ నారాయణ రెడ్డి లు అన్నారు. శనివారం కోదాడ రామలయం లో,తమ్మర హై స్కూల్ లో సజ్జా సూర్య నారాయణ, సరోజినిల ద్వితీయ వర్ధంతి సందర్భంగా రెండు లక్షల విలువగల ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్లను విరాళంగా అందజేసిన సందర్భంగా దాతలను అభినందిస్తూ వారు మాట్లాడారు. సజ్జా సూర్యనారాయణ,సరోజిని జ్ఞాపకార్థం విద్య ఆధ్యాత్మిక రంగాల అభివృద్ధికి సజ్జా త్రివేది చేయూతనివ్వడం ఆదర్శనీయమన్నారు. పాఠశాలలో విద్యార్థులు, దేవాలయంలో భక్తులు దాతలు ఏర్పాటుచేసిన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ సామినేని ప్రమీల రమేశ్,మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు,సత్యబాబు, గుళ్ల పల్లి సురేష్, కౌన్సిలర్ సామినేని నరేష్, దాతలు సజ్జా త్రివేది, హైమావతి,సరోజినీ, నటేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# రైతు భరోసా వెంటనే అమలు చేయాలి: బట్టు అంజిరెడ్డి

**రైతులకు ఆర్థిక భరోసా కల్పించాలి**

**బి ర్ ఎస్ ప్రభుత్వ హయంలో రైతులకు మేలు**

వాయిస్ టుడే జూన్ 29( సిద్దిపేట జిల్లా ప్రతినిధి) మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పథకంనే రైతు భరోసాగా పేరుమార్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ప్రయత్నం చేస్తుందని, ఇంతవరకు తెలంగాణలో ఏరైతుకు కూడా ఆర్థికసాయం అందించలేదని బట్టు అంజిరెడ్డి అన్నారు శనివారం సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రంలోని రైతువేదిక లో నిర్వహించిన రైతుసమావేశంలో పాల్గొన్న ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుబందును సకాలంలో ఇచ్చి రైతులను ఆర్థికంగా అదుకున్నామని,ఇప్పటి ప్రభుత్వం రైతులను విస్మరించిందని ఆయన ఆరోపించారు. వ్యవసాయాన్ని విస్తరిస్తేనే సమాజంలో ప్రజలందరికీ ఉపాధి దొరుకుతుందని,తద్వారా ప్రభుత్వనికి కూడా ఆదాయం పెరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో రైతుభీమా పథకంద్వారా తెలంగాణలో ఎన్నో కుటుంబాలను ఆర్థికంగా ఆదుకున్నామని, ఇప్పటి ప్రభుత్వం రైతుబీమా పథకంను కొనసాగిస్తారా,లేదా అనేది స్పష్టత ఇవ్వాలని ఆయన కోరారు.



# ఘనంగా ఎంఈవో వెంకటయ్య వీడ్కోలు సభ

మక్తల్ జూన్ 28 వాయిస్ టుడే ప్రతినిధి: ఈనెల పదవి విరమణ పొందుతున్న మక్తల్ మండల విద్యాధికారి శ్రీ ఎం వెంకటయ్యకు మక్తల్ కాంప్లెక్స్ పక్షాన కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు "అనిల్ గౌడ్" ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ఉద్యోగ విరమణ సన్మాన సభ" మక్తల్ పట్టణంలోని ఏఆర్ఎం ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ కార్యక్రమ అధ్యక్షులు అనిల్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే అదృష్టాన్ని ఇచ్చేదే ప్రభుత్వ ఉద్యోగం అని ప్రతి ఉద్యోగి ఉద్యోగ విరమణ పొందడం సహజమని ప్రతి ఉద్యోగి తమ ఉద్యోగ జీవితంలో మంచి సేవలను అందించి మంచి గుర్తింపును సంపాదించి ఉద్యోగ విరమణ పొందడం వాళ్ళ అదృష్టంగా భావించాలని అన్నారు. కార్యక్రమం కేంద్ర బిందువు మండల విద్యాధికారి వెంకటయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పాఠశాలల పర్యవేక్షణ ముఖ్య బాధ్యతను గత రెండు దశాబ్దాల నుండి నిర్వర్తించడం చాలా ఆనందంగా ఉందని, పిల్లలు దేవుళ్ళతో సమానమని పెద్దలు చెప్తారు, అలాంటి దేవుళ్ళ లాంటి పిల్లలకు సేవ చేసే సౌభాగ్యాన్ని ఆ భగవంతుడు నాకు కల్పించడం చాలా ఆనందంగా ఉందని ఉద్యోగ విరమణ పొందిన నా శాయశక్తులా విద్యాభివృద్ధికి, సమాజాభివృద్ధికి కృషి చేస్తాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో కర్నే కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి వెంకటయ్య గౌడ్ లతోపాటు మాగనూరు, జక్లేర్, గర్ల్స్ హై స్కూల్ మక్తల్ పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వివిధ సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు వెంటనే నంబర్ ప్లేట్స్ వేసుకోవాలి

**మక్తల్ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి**



మక్తల్ జూన్ 29 వాయిస్ టుడే ప్రతినిధి: జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మక్తల్ టౌన్‌లో SI భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో మక్తల్ పోలీసులు నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నెంబర్ ప్లేట్ లేని 10 వాహనాలకు నెంబర్ ప్లేట్లు వేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐ భాగ్య లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ... నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు వెంటనే నెంబర్ ప్లేట్లు వేయించుకోవాలని తెలిపారు. చాలా మంది వాహనదారులు నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడుపుతున్నారని అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి వాహనా వాహనదారుడు తప్పకుండా నెంబర్ ప్లేట్లు వేయించుకోవాలని, లేనియెడల వాహనాలు దొంగతనాల గురి అయ్యే అవకాశం ఉందని అన్నారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కొన్ని సూచనలు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని.. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని..మద్యం సేవించి వాహనం నడపరాదని, వాహనదారులు రోడ్డుపై వాహనాలను పార్కు చేయరాదని, టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదని సూచించారు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను , కూలీలను ఎక్కించుకోరాదని,. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలని, డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదని అన్నారు. రేస్ డ్రైవింగ్ చేయరాదని,. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ఎస్ఐ కోరారు.

# సాయిచందు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్



ముక్తల్ జూన్ 29 వాయిస్ టుడే ప్రతినిధి: హైదరాబాదులోని సాగర్ రింగ్ రోడ్డు లో గల జి ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో శనివారం నాడు జరిగిన తెలంగాణ రాష్ట్ర మాజీ గిడ్డంగుల సంస్థ చైర్మన్ దివంగత సాయి చందు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహం వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో సాయి చందు పాత్ర ఎంతో కీలకమైనదని తెలిపారు ఉద్యమం సమయంలో రాత్రి అనక పగలనక రాష్ట్ర ప్రజలను చైతన్యం చేయడం కోసం ఎన్నో ధూంధాం కార్యక్రమంలో పాల్గొని ఉద్యమంలో ఆయన కీలక పత్రం పోషించడం జరిగిందని కొనియాడారు దురదృష్టవశాత్తు ఆయన మరణం బిఆర్ఎస్ పార్టీకి ఎంతో లోటని అది ఎవరు తీర్చలేదని తెలిపారు ఈ సందర్భంగా మరోమారు వారి ఆత్మకు ఆ భగవంతుడు మనశ్శాంతిని కలిగించాలని వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు వారి వెంబడి మక్తల్ బిఆర్ఎస్ నాయకులు చందాపురం అశోక్ కుమార్ గౌడ్ ఎలిగండ్ల బాలప్ప బండారి బాలు బండారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు